1857 తిరుగుబాటు

→ 1857 తిరుగుబాటుకు ప్రధాన కారణము - తోపు మరియు పందికొవ్వుతో చేసిన తూటాలు.

→ ఈతూటాలను ఎన్ఫీల్డ్ తుపాకులలో ఉపయోగిస్తారు.

→ 1857 March నెలలో పశ్చిమ బెంగాల్లోని బరక్‌పూర్ రెజిమెంట్‌కి చెందిన మంగళ్ పాండే ఈ తూటాలను ఉపయోగించుటకు నిరాకరించి ఆంగ్లేయ అధికారిపై కాల్పులు జరిపాడు.

→ మంగళ్ పాండేను అరెస్టు చేయుటకు వచ్చిన ఈశ్వరీ పాండే అనే సైనికుడు నిరాకరించాడు. దీనితో మంగళ్ పాండే, ఈశ్వరీ పాండే ఉరితీయబడ్డారు.

→ 1857 April నెలలో మీరట్ రెజిమెంటుకు చెందిన 90 మంది సిపాయిలు ఈ తూటాలను ఉపయోగించుటకు నిరాకరించారు. దీనితో వీరికి 5 సం॥ల కఠిన శిక్ష వేస్తూ ఉద్యోగాలనుంచి తొలగించారు.

→ 1857 May - 9 వ తేదీన మీరట్‌లోని ఆ సంతతి మీరట్ రెజిమెంట్ సిపాయిలు రాత్రి మంది మనుషులచే భగ్నించబడ్డారు. దీనితో ప్రభుత్వంపై మీరట్ సిపాయిలు బ్రిటిష్‌లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయుటకు నిర్ణయించారు.

→ 1857 May - 10 వ తేదీన మీరట్ రెజిమెంట్ సిపాయిలు తమ 85 మంది సైనిక ఉద్యోగులను విడిపించి బ్రిటిష్‌లకు వ్యతిరేకంగా తిరుగుబాటును ప్రకటించి ఢిల్లీవైపుగా పయనించారు.

→ May - 11 వ తేదీన ఢిల్లీ చేరుకొని న్యూఢిల్లీలోని బ్రిటిష్ రెసిడెంట్ అధికారి అయిన సైమన్ ఫ్రేజర్, ఇతర అధికారులను వధించి మొగల్ చక్రవర్తి అయిన 2వ బహదూర్ షాను షహన్‌షాగా హిందూస్థాన్ (భారతదేశ చక్రవర్తి) గా ప్రకటించారు.

www.manabadi.com

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

→ వీరు బహదూర్ షా సహాయమును అర్థిస్తూ భారతదేశంలోని సంస్థానాలకు ఉత్తరాలు వ్రాసారు.

(1) ఢిల్లీ తిరుగుబాటుదారుడు - భక్త్ ఖాన్

అణిచివేసినవాడు - హడ్సన్

→ ఢిల్లీలో తిరుగుబాటును అణిచివేయుటకై జనరల్ వెళ్ళిన వెంటనే హడ్సన్ పంపబడ్డాడు. కాని ఇతను చంపబడ్డాడు. తిరిగి

→ జనరల్ హడ్సన్ ఢిల్లీలో తిరుగుబాటును అణిచివేసిన తర్వాత వీరు బహదూర్ షా భార్య జీనత్ మహల్ను, అతని కుమారులను (జీవనభృతి నిమిత్తం) హత్య చేసాడు

→ వీరు బహదూర్ షా మరియు జీవనభృతి రంగూన్ కు (బ్రహ్మదేశం) పంపబడ్డారు.

→ 1862 లో వీరు బహదూర్ షా రంగూన్ లో మరణించాడు.

(2) కాన్పూర్ తిరుగుబాటుదారులు - నానాసాహెబ్ (థోండూ పండిత్ - అసలుపేరు - చివరి పేష్వా బాజీరావు యొక్క దత్తపుత్రుడు), తాంతియాతోపి, అజీముల్లా

అణిచివేసినవాడు - క్యాంప్‌బెల్

→ కాన్పూర్ లో నానాసాహెబ్, అతని ఇద్దరు జనరల్స్ అయిన తాంతియాతోపి, అజీముల్లా తిరుగుబాటు చేసారు.

- అలహాబాదులోని ఒక భవంతిలో ఉన్న 400 మంది క్రిస్టియన్లను నానాసాహెబ్ సైనికులు వధించుట కొరకు ఈ తిరుగుబాటు తీవ్ర రూపమును దాల్చింది.
- (బెట్వీన్ ప్రస్తుత జనరల్ క్యాంప్‌బెల్‌ను కమాండర్ ఇన్ చీఫ్ (CIC) గా భారత దేశానికి పంపింది
- జనరల్ క్యాంప్‌బెల్ గోర్ఖా సైనికుల సహాయంతో కాన్పూర్‌లో తిరుగుబాటును అణిచివేసారు. (Gorkha)

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

→ నానాసాహెబ్ నేపాల్కు పారిపోయాడు.

- తాంతియా తోపే మధ్య భారత దేశ అడవులకు పారిపోయి గెరిల్లా యుద్ధం ద్వారా బ్రిటిష్ వారిని ప్రతిఘటించాడు.

- ఝాన్సీ లక్ష్మీబాయికు మద్దతుగా తాంతియా తోపే సైనికులను పంపించాడు.

- ఆయన జమీందారి స్నేహితుడు మాన్‌సింగ్ యొక్క నమ్మకద్రోహం చే తాంతియా తోపే బ్రిటిష్ వారికి పట్టుబడ్డాడు. ఆ తర్వాత ఉరితీయబడ్డాడు.

(3) <u>లక్నో / అవధ్</u>

తిరుగుబాటుదారు – బేగం హజ్రత్ మహల్

అణిచివేసినది – క్యాంప్‌బెల్

→ బేగం హజ్రత్ మహల్ ఆమె కుమారుడు బిర్జిస్ ఖాదిర్‌ను అవధ్ పాలకుడిగా ప్రకటించి బ్రిటిష్ పై తిరుగుబాటును ప్రారంభించింది.

→ ఈ తిరుగుబాటులో హజ్రత్ మహల్‌కు అన్ని వర్గాల నుండి మద్దతు లభ్యమైనది.

- జనరల్ హెన్రీ లారెన్స్ అవధ్‌లో చంపబడ్డాడు.

- తర్వాత లక్నోలోని తిరుగుబాటును అణిచివేయుటకు జనరల్ ఇంగ్లిస్, హేవలాక్, ఔట్రామ్, నీల్ (Neil) మొ|| అవధ్‌కు చేరుకున్నారు. కానీ విఫలులైనారు.

→ చివరిగా జనరల్ క్యాంప్‌బెల్ లక్నో / అవధ్‌లోని తిరుగుబాటును అణిచివేసాడు. హజ్రత్ మహల్ నేపాల్కు పారిపోయింది.

(4) <u>ఝాన్సీ</u> (UP) తిరుగుబాటుదారు – లక్ష్మీబాయి

అణిచివేసినది – జనరల్ హ్యూరోస్ (Hughrose)

→ లక్ష్మీబాయి శ్రీ గంగాధరరావు యొక్క వితంతువు భార్య.

- ఈమె తాంతియా తోపే సైనికుల సహకారంతో, ఆఫ్ఘాన్ పఠాన్‌ల సహకారంతో <u>గ్వాలియర్‌ను</u> ఆక్రమించింది.

- ఈమె

www.manabadi.com
SRINIVASA XEROX HYD
This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

5. అర్రా/ బీహార్ జగదీష్‌పూర్ (బీహార్) - తిరుగుబాటుదారుడు - కున్వర్‌సింగ్

అణిచివేసినది - టేలర్, ఐర్

→ కున్వర్‌సింగ్ 80 సం॥లు పైబడిన వృద్ధుడు. ఇతను అర్రా ప్రాంతానికి జమీందార్

-) అర్రా జమిందారీ పదవినుంచి ఇతను తొలగించబడ్డ కారణంగా బ్రిటీష్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసాడు.

- ఆంగ్లేయులు ఇతనిని అణిచివేసి ఇతని సోదరుడు అమరసింగ్‌ను అర్రా జమిందార్‌గా చేసాడు.

(6) ఫైజాబాద్ (UP) తిరుగుబాటుదారుడు — మౌల్వీ అహ్మదుల్లా

అణిచివేసినది — జగన్నాథ్ సింగ్ (పువ్వాన్ రాజు)

— మౌల్వీ అహ్మదుల్లా మద్రాసు నుంచి వచ్చి బ్రిటీష్‌కు వ్యతిరేకంగా ఫైజాబాద్‌లో తిరుగుబాటు చేసాడు.

-) పువ్వాన్ రాజు జగన్నాథ్ సింగ్ మౌల్వీ అహ్మదుల్లాను అణిచివేసి బ్రిటీష్‌వారినుండి 50 వేల రూ॥ రివార్డును పొందాడు.

తిరుగుబాటు విఫలమవడానికి కారణాలు

1) కేంద్రీకృత నాయకత్వం లేకపోవుట

2) Break waters (1857 తిరుగుబాటు కాలంలో భారతీయులు కొంతమంది ఆంగ్లేయుల మధ్యవర్తులుగా పనిచేసిన వారిని అప్పటి గవర్నర్ జనరల్ కానింగ్ Break waters అని పేర్కొన్నాడు)

3) సమాచార వ్యవస్థలోపం

4) తిరుగుబాటు కలసికట్టుగా జరగకపోవుట (కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై ఉండుట)

5) అన్నివర్గాల వారు పాల్గొనకపోవుట. ప్రధానంగా మేధావి వర్గం దీనిలో పాల్గొనలేదు.

6. భారతీయ సిపాయిలు సాంప్రదాయ ఆయుధాలను ఉపయోగించుట. ఆంగ్లేయులు ఆధునిక

7) క్రమశిక్షణ కలిగిన బ్రిటీష్ సైన్యం.

www.manabadi.com

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com

ఫలితము (Legacy) 1) 1858 చట్టం ప్రకారము బ్రిటీష్ ఈస్ట్ ఇండియా పాలన అంతం చేయబడినది

2) భారతదేశం బ్రిటీష్ సామ్రాజ్యంలో ఒక భాగం అని ప్రకటించబడినది (అప్పుడు ఈ విషయాన్ని ఆప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ కానింగ్ అలహాబాద్ దర్బార్ నుండి ప్రకటించాడు.)

3) భారతదేశాన్ని పరిపాలించుటకు 15 మంది సభ్యులతో లండన్‌లో ఒక ఇండియా కౌన్సిల్ ఏర్పాటు చేయబడినది. దీనికి అధ్యక్షుడు British Secretary of State. మొట్టమొదట వాడు- చార్లెస్ వుడ్

4) భారతదేశ సాంఘిక సాంప్రదాయాలలో జోక్యం చేసుకోకూడదని బ్రిటీష్ వారు నిర్ణయించారు

5) భారతదేశంలో బ్రిటీష్ సైన్యం పూర్తిగా పునర్వ్యవస్థీకరించబడినది

6) కలిసి కట్టుగా పోరాటం చేయుటకు మేధావి వర్గం నిర్ణయించినది. ఇది తరువాత కాలంలో INC ఏర్పాటుకు తోడ్పడినది

7. 1857 తిరుగుబాటుకు ప్రధాన కారణము ముస్లిములు అని భావించి బ్రిటీష్ వారు ముస్లిం వ్యతిరేక విధానాలను చేపట్టారు.

STATEMENTS:

1) 'భారత దేశ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం' — V. D. సావర్కార్ (వినాయక్ దామోదర్)

2) 'సిపాయిల తిరుగుబాటు' - సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్, మాలేసన్.

3) 'ముస్లిముల తిరుగుబాటు' - కూప్లాండ్, రాబర్ట్స్.

4) 'హిందూ ముస్లిముల తిరుగుబాటు' — కాయే (Kaye) మాలేసన్, టేలర్, జేమ్స్ ఔట్రామ్

5) నల్లజాతి వారు తెల్లజాతి వారికి వ్యతిరేకంగా చేసిన యుద్ధం - కాయే (Kaye)

6) అనాగరిక ప్రజలు నాగరికులకు వ్యతిరేకంగా చేసిన యుద్ధం - హోమ్స్ (Homes)

7) సాంప్రదాయ శక్తులు క్రైస్తవానికి వ్యతిరేకంగా చేసిన యుద్ధం - రీస్.

8) 'జాతీయ తిరుగుబాటు' - డిస్రాయిలీ, జవహర్‌లాల్ నెహ్రూ
(ఇంగ్లాండ్ ప్రధాని)

This document is submitted by manabadi user. we are not responsible for any copyright voilation. For any discrepancies please eamil us: info@manabadi.com